# తొలి కిరణాలు

Vadla Sreeja



POETRY & ILLUSTRATIONS

THOLI KIRANALU

వడ్ల శ్రీజ

# THOLI KIRANALU


Vadla Sreeja

Alumna

TGSWRDC, Armoor.



SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

DOLLAR EDU

Overseas

Secunderabad

Book Title : **Tholi Kiranalu**
Author : Vadla Sreeja
Chief Editor : Dr. K. Sandhya Deepthi
ISBN : 9789348512956
First Edition : 2024

Copyright© **Vadla Sreeja**
The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

SCHOOL OF
EMERGING WRITERS
TGSWREIS

# Author's Note

తొలి కిరణాలు అనే పుస్తకం 2023లో రాశాను. పసిపాప నవ్వులా, గులాబి పువ్వులా, మనిషి మనసులను ఆకట్టుకునే మెరుపులా ఉంది ఈ పుస్తకం. పది సంవత్సరాల అనుభూతితో ఒక శిల్పి శిల్పాన్ని ఎంత అందంగా తీర్చిదిద్దుతారో అలా నా పుస్తకాన్ని అలాగే నా పుస్తకంలోని కవిత్వాలను ఎంతో అందంగా, అర్థవంతంగా, చదివిన వారిని ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాను.

మనిషి జీవితంలో అన్నీ ఎదురుకుంటూ, ధైర్యంగా ఉండాలని ఎందరో మహానుభావుల, ప్రకృతి ద్వారా ప్రజల జీవితంలోని ఒక్కో ఘట్టాలను తెలియజేసే కిరణాల లాగా ఈ పుస్తకం తీర్చిదిద్దబడింది. చందమామతో ఉన్న అనుబంధం, ప్రకృతమ్మ ఒడిలోని మాధుర్యం చల్లగాలి చెలిమిని వర్ణించే కవిత్వాల మూట ఈ పుస్తకం. మనిషి జీవితంలో మంచి, చెడులను తెలియజేస్తూ కలం పట్టి కవిత్వం రాస్తే సృష్టిని కూడా తిరిగి రాయవచ్చని తెలియజేసాను.

సమాజంలో కదలిక తీసుకువచ్చే గుణం కూడా కవిత్వంలో ఉందని ఈ చిన్ని కవిత్వాల సారంతో తెలియజేసాను.

ఊరు ప్రజల అనుబంధం, వృత్తిలో చైతన్యం, స్నేహంలో మాధుర్యం గురించి కవిత్వాల్లో తెలియజేశాను. ప్రొద్దున లేచిన నుండి సూర్యుని కిరణాల వెలుగుతో ప్రారంభమై జీవితంలో జ్ఞానాన్ని పంచే అద్భుతాలను కవిత్వంలో అమర్చాను. ఆడపిల్ల ఆదిశక్తి అని, లోకాన్ని ఏలే మహారాణి అని, ''మహిళ'' అనే కవిత ద్వారా తెలియజేశాను.

సమాజంలో జరుగుతున్న విషయాలను తెలియజేస్తూ, మనిషి జీవితంలో ముఖ్యమైన ఘట్టాలను వర్ణిస్తూ, కుటుంబ గొప్పతనం, అమ్మా నాన్నల కష్టాలు, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనల తీరును, మూగజీవి కష్టాలను ఆకలి బాధను వర్ణించాను. కన్న వారిని కాదని వృద్ధాశ్రమంలో వేస్తున్న బిడ్డలలో మార్పు కోసం నా ఈ చిన్ని కవిత ద్వారా సాధ్యం కావాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

అందరిలో చైతన్యం తీసుకురావడానికి నేను నా కవిత్వాల ద్వారా కృషిస్తున్నాను. పూట తిండి దొరకక, కూడు కరువై వేదన జీవితంలో కన్నీరు కారుస్తూ మురికి కాలువ చెంత చేరి ఏడుస్తున్న పేదవాడి బాధను తెలిపాను. సామాజిక అంశాలను, సామాన్య ప్రజల జీవితాలను మలుపు తిప్పడానికి రాసినదీ పుస్తకం. కల అనేది ఒక వజ్రం లాంటిది. దాని విలువ ఎప్పటికీ తరగదు. దానిని మనం దాచాలన్న అది దాగదు. మీ కలను దాచకండి అనేదే నా ఉద్దేశం.

**ఇట్లు**

**వడ్ల శ్రీజ**

# కృతజ్ఞతలు

ఈ తొలి కిరణాలు 2023లో రాశాను. బాల్యపు వయస్సు నుండి కలం పట్టి కవిత్వం రాయడం ప్రారంభించాను. బడి బాట పడుతూ ఆరవ తరగతి నుండి ముందడుగు వేశాను. చిన్న చిన్న పదాలతో కవిత్వం ఏర్పరచాను. ఎందరో నా వెనకై నిలిచి నన్ను ముందుకు నడిపిస్తూ కవిత్వమే నా లక్ష్యం అని రాశాను.

పది సంవత్సరాల నుండి ప్రారంభించిన కవిత్వాలను పుస్తకంగా రాశాను. నేను చిన్నతనం నుండి ఎన్నో కథలు, కవితలు రాశాను. గురువుల ప్రోత్సాహంతో అమ్మనాన్నల కష్టతీరులో సమాజంలో జరుగుతున్న విషయాలకు పరిష్కారాలు చూపడానికి ఈ పుస్తకం రాశాను.
డా'' శారద హనుమాండ్లు గురువు గారి ప్రోత్సాహంతో కవితలు రాయడం నేర్చుకున్నాను. వారు నా తోడై నిలిచి నా కవిత్వంలో ముందుకు నడిపిస్తూ ఎలా రాయాలో నేర్పించారు.

జి. ధనవేణి మేడం గారు నా జీవితంలో ఓ వెలుగుల స్ఫూర్తిగా నిలిచారు. మా కళాశాల ప్రిన్సిపల్‌గా నాకు తోడుగా కవిత్వం అనే కలంలో నన్ను గెలిపిస్తూ, ప్రతి కార్యక్రమంలో నన్ను పాల్గొనే విధంగా చేశారు. చందమామలాంటి మా కళాశాలలో మంచి అవకాశాలను నాకు ఇస్తూ నా జ్ఞానాన్ని బయటపరుస్తూ వెలుగును తీసుకొచ్చారు.

డా॥ N. సుజాత మేడం గారికి ఆశీస్సులతో కవిత్వంలో వెన్నెముకలా నిలిచారు. తన స్ఫూర్తితో నేను ముందడుగు వేశాను. ఎన్నో కవిత్వాలను రాస్తూ అందరి హృదయాలను ఆకట్టుకునేలా చేశారు. నా కవిత్వంలో ఉన్న పదాలలో ఎంతో మాధుర్యం ఉందని చెప్పారు. ఎప్పుడు ఏ క్షణంలో అయినా నాకు తోడు ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.

G. సువర్ణ మేడం గారి అనుభవంతో నా కవిత్వాన్ని అందంగా మార్చేలా చేశారు.

బబిత మేడం గారికి నా కవితలు ఎంతో వినసొంపుగా ఉండేవని తను ఎప్పుడూ చెప్పేవారు. తను ఎప్పుడూ మంచి ఆలోచనలతో ఉంటే ముందుకు వెళ్ళగలం అని చెబుతూ ఉండేవారు.

డా॥ శమంత మేడం గారు నా కవిత్వంలో ఉన్న భావాలను తెలియజేసేవారు. ఇలా ఎందరో గురువుల ప్రోత్సాహంతో, గురువుల ఆశీస్సులతో ఎన్నో ఆలోచనలతో లోకంపై జ్ఞానంతో, కలం పట్టి కవిత్వాన్ని అల్లాను. కవిత్వమే నా ఆశయమై నేను రాశాను. అమ్మనాన్న ఆశీస్సులతో, ఎందరో పెద్దవాళ్ళ దీవెనలతో రాసినది ఈ పుస్తకం.

ధన్యవాదములు...

**ఇట్లు**

**వడ్ల శ్రీజ**

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:
Lingampalli Venkatesh

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. School of Emerging Writers is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

The Book-Writing Project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 1. | శ్రీరాముడు | 1 - 2 |
| 2. | వలస కూలి కష్టాలు | 3 - 4 |
| 3. | ప్రకృతి | 5 - 6 |
| 4. | బతుకమ్మ | 7 - 8 |
| 5. | నాన్న | 9 - 10 |
| 6. | జవాన్ | 11 - 12 |
| 7. | ఉగాది | 13 - 14 |
| 8. | జానపద గేయాలు | 15 - 16 |
| 9. | కరోనా | 17 - 18 |
| 10. | వర్షం | 19 - 20 |
| 11. | గురువు | 21 - 22 |
| 12. | రైతు | 23 - 24 |
| 13. | శివరాత్రి | 25 - 26 |
| 14. | కుటుంబం | 27 - 28 |
| 15. | మహిళ | 29 - 30 |
| 16. | కళాశాల | 31 - 32 |
| 17. | వాస్తాపూర్ | 33 - 34 |
| 18. | చెరువు | 35 - 36 |
| 20. | మాతృభాష | 37 - 38 |
| 21. | బాలల దినోత్సవం | 39 - 40 |
| 22. | నగరం | 41 - 42 |
| 23. | రక్షకభటుడు | 43 - 44 |
| 24. | నవరాత్రులు | 45 - 46 |
| 25. | పల్లెటూరి అందాలు | 47 - 48 |
| 26. | హరిత హారం | 49 - 50 |
| 27. | దీపావళి | 51 - 52 |
| 28. | గల్ఫ్ దేశం | 53 - 54 |

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 29. | ఆవు | 55 - 56 |
| 30. | చందమామ | 57 - 58 |
| 31. | స్నేహబంధం | 59 - 60 |
| 32. | అమ్మ | 61 - 62 |
| 33. | బాల కార్మికులు | 63 - 64 |
| 34. | ఆడపిల్ల | 65 - 66 |
| 35. | సముద్రం | 67 - 68 |
| 36. | గులాబీ | 69 - 70 |
| 37. | దసరా పండుగ | 71 - 72 |
| 38. | మధ్యతరగతి | 73 - 74 |
| 39. | తరగతి గది | 75 - 76 |
| 40. | వృత్తులు | 77 - 78 |
| 41. | లైంగిక దాడులు | 79 - 80 |
| 42. | చెట్టు | 81 - 82 |
| 43. | పాట | 83 - 84 |
| 44. | నవ్వు | 85 - 86 |
| 45. | వ్యాపారి | 87 - 88 |
| 46. | ఆకలి | 89 - 90 |
| 47. | సంక్రాంతి | 91 - 92 |
| 48. | **చరవాణి** | 93 - 94 |
| 49. | బిచ్చగాళ్ళు | 95 - 96 |
| 50. | ఇల్లు | 97 - 98 |
| 51. | అమ్మ ప్రేమ అమృతమయం | 99 - 100 |
| 52. | స్వాతంత్ర్యఫలాలు | 101 - 102 |
| 53. | స్వాతంత్ర్యం | 103- 104 |



# శ్రీరాముడు

నవమిలో పుట్టాడు
భూమిపై అడుగు పెట్టాడు
పితృవాక్య పరిపాలకుడు
ఏకపత్నీ వ్రతుడు
మహా పరాక్రమవంతుడు
సద్గుణ సంపన్నుడు
రావణున్ని సంహరించిన వీరుడు
ఇతడే బలమైన శూరుడు
అడవిలో వనవాసం చేసిన ధీరుడు
సీతమ్మను మనువాడిన యోధుడు
అతడే లోకాధిపతియైన శ్రీరాముడు
అందరికీ అండగా నిలిచే దేవుడు

# వలస కూలి కష్టాలు

పల్లెటూరిని వదిలి పోయారు
పట్నం దారి పట్టినారు
తిండి దొరకక నీరు తాగి గడుపుతూ
కూలి పని కోసం దేశాల బాట పడుతూ
కష్టాన్ని దూరం చేస్తూ
కుటుంబం కోసం కష్టిస్తూ
కూలి దొరకక
కడల తరబడి కూడు దొరకక
కని పెంచిన కన్నతల్లిని వదిలి
పట్నం దారి వట్టిరి.
శ్రమయే జీవితమంటూ
కష్టమే సుఖమంటూ
కంట నీరు తీయకుండా
రేయి, పగలు చూడకుండా
చెమటను చిందిస్తూ
ఓపికతో శ్రమిస్తూ
ఎడబాసే రోజులకు గడిచేకాలం ఎందుకు
పువ్వుల్లా మాసిపోయే మా బ్రతుకులు ఇంకెందుకు
ఇది వలసకూలి గమనం
ఇది అంతులేని పయనం





# ప్రకృతి

నిన్ను చూస్తే పోతుంది అలసట
నీవల్లే మాకు దొరుకుతుంది ప్రశాంతత
నీలో ఉండే పచ్చదనం
అదే అందరికి స్వచ్ఛదనం
ఆకుపచ్చని తోరణాలు
ప్రజలు కోరే వరాలు
నువ్వు ప్రపంచమంతా భాసిల్లు
నీవు లేకుంటే వస్తాయి కడగండ్లు
నీలో ఉండే ఉపయోగాలు
మా జీవితాలలో ఉండే ఆనందాలు
నీవలనే దొరుకుతుంది ఆహారం
అదే మా అందరికి వరం
ఇదే ప్రకృతి
ఇదే అందరి జాగృతి

# బతుకమ్మ

తెలంగాణ పండుగ
చూస్తుంటే కనుల నిండుగ
ఆడబిడ్డల సందడి
కోలాటాల వినికిడి
బతుకమ్మలోని రంగురంగుల పూవులు
చిన్న పిల్లల ముసి ముసి చిరునవ్వులు
బతుకమ్మ ఆటలు
వినసొంపైన పాటలు
ముసలివాళ్ళ మాటలు
చిన్నపిల్లల పరుగులు
తీయనైన మిఠాయిలు
కమ్మనైన రుచులు
బతుకమ్మ పండుగ సంబరం
తెలంగాణాంతట అంబరం.





# నాన్న

అన్ని రంగుల కలిసి ఉంటేనే ప్రకృతి అద్భుతం
నాన్న మన తోడు ఉంటే మన జీవితం అంతా
అద్భుతం
పెంచి పెద్దచేసి ఒకరింటికి పంపుతారు
మర్యాదతో నడుచుకోవాలని చెపుతారు
మనసు నిండా మంచితనం
అందరూ నావాళ్ళే అనే గొప్పతనం
నిత్యం బిడ్డ మంచి కోరేవాడు
కష్టంలో ఉన్నప్పుడు కంటి పాపై ఆదరిస్తాడు
మనవరాళ్ళతో సరదాగా ఆడుకోవాలనుకుంటాడు
మనం చిన్నప్పుడు చేసిన అల్లరిని గుర్తు చేసుకొని
నవ్వుతూ ఉంటాడు

# జవాన్

భరతమాత ముద్దుబిడ్డలు
దేశాన్ని రక్షించే పౌరులు
కంటికి కునుకు లేకుండా
కనురెప్పల్లా కాపాడంగా
నిదుర కరువై
సరిహద్దుల్లో పహారా కాస్తావు
హద్దులు దాటిన శత్రుమూకలను హతమారుస్తావు
మీలో ఉండే ధైర్యం
ప్రజలలో ఉండే గౌరవం
కన్నతల్లిని ఉన్న ఊరిని కాదని వచ్చావు
సుఖసంతోషం కలదని కష్టాలు వరించావు
భరతమాత పుత్రుడు నేనని
ముందుకు వచ్చావు నువ్వు
అందరినీ రక్షించే ధీరుడవు నీవు
మా స్వేచ్ఛకు మూలం నీవే
మా కంటిలో వెలుగు నీవే
యువతకు ప్రాణం నీవే
మా జనతకు ప్రేరణ నీవే





## ఉగాది

లేత మామిడి ఆకుల తోరణాలు
శ్రావ్యమైన సన్నాయి రాగాలు
సంవత్సరానికి ఒకసారి వస్తుంది
ఆనందాలతో అందరినీ అలరిస్తుంది
కొత్త సంవత్సరం వచ్చింది.
సంతోషాలని పంచి పెట్టింది
ప్రతి సుమం సుగంధభరితం
ప్రతి క్షణం ఆనందభరితం
వేప పూవులతో కొత్త కళ వచ్చెరా
మామిడి పిందెలతో పులుపుదనం చాటెరా
షడ్రుచుల పండగ
పచ్చదనంతో ఇల్లంతా నిండుగా

# జానపద గేయాలు

జానపద గేయాలు
పల్లె ప్రజల ఆనందాలు
తెలంగాణ జానపద గేయాలు
మెప్పిస్తాయి అందరి మనసులు
జానపద గేయాల విశిష్టత
అదే పిల్లలలో పెరిగే ఏకాగ్రత
తెలంగాణ జానపద గేయాలు
అదే ప్రజల ఆనందాల హరివిల్లు
జానపద గేయాల గొప్పతనం
అదే పూర్వీకుల మంచితనం.


జానపద గేయాలు



# కరోనా

అందమైన ఈ దేశంలో పరుగులు తీస్తున్న సముద్రంలా
పుట్టిన పసిపాప నుండి అరిగిపోయిన ముసలి వరకు
బలి తీసుకుంది ఇలా
పుట్టింది వేరే దేశంలో
వ్యాపించింది అన్ని దేశాలలో
కరోనా అంటే అందరికీ బుగులు
అన్ని దేశాలను తీయిస్తుంది పరుగులు
పిట్టల్లా రాలిపోతున్న మనుషులు
అన్ని దేశాలలో తగ్గిపోతున్న జనులు.
ఎప్పుడు వస్తుందో తెలియని రోగం
అదే అందరిని బలి తీసుకుంది కరోనా రోగం.
రాముడు 14 సంవత్సరాలు అడవిలో వనవాసం చేశాడు
మనం అందరం ఇంటి వాసం చేద్దాం.

# వర్షం

నింగి నుండి నేలకు జారిన ఒక నీటి బిందువు
అదే మా ప్రాణ సింధువు
వర్షం నీరు మనకందుతాయి మంచితీరు
దానిని కాపాడితే వస్తుంది మనకి మంచి పేరు.
వర్షం పడితే చెట్లు పచ్చగ
దానిని చూసి ప్రజలు మెచ్చగ
పన్నీటి జల్లులు కురిపించింది
పరవశంతో పంటలిచ్చింది.





# గురువు

కనిపించని దేవుడి కన్నా
బోధించే గురువు మిన్న
గురువంటేనే గుణమున మిన్న
గురువుకు సాటి ఇంకేముందన్నా
గురువులోని జ్ఞానం పిల్లలందరికి ప్రాణం
గురువు చెప్పే పాఠం పిల్లల భవిష్యత్తుకి ఒక కారణం
గురువు లేని బడి
అజ్ఞానం లాంటిది
గురువు ఇచ్చే శిక్షణ
విజ్ఞానం లాంటిది.

# రైతు

మన జీవితంలో ముఖ్యమైనవారు
మనకు తోడ్పడే వారు
రైతు కష్టపడతారు రేయి, పగలు
అదే అతనికి ఇస్తుంది మంచి ఫలితాలు
రైతే దేశానికి వెన్నెముక
అతడలిగితే లేదు అన్నమిక
రైతు దేశానికి వెలుగు
మనం కూడా అతని అభివృద్ధికై వేయాలి ముందడుగు
ఈ కవిత ముగింపు
రైతన్నల సంతోషం రెట్టింపు





# శివరాత్రి

శివరాత్రి పండుగ
శివాలయాలు ప్రజలతో నిండగ
ఉపవాస దీక్షలు
నిష్టతో శివునికి పూజలు
ముక్కంటి ఈశ్వరుడు
మూడు లోకాలను ఏలే శివుడు
గంగామాతను శిరస్సులో ధరించిన లింగేశ్వరుడు
విషాన్ని కంఠంలో దాచిన నీలకంఠేశ్వరుడు
శివనామ జపాలు
అందాల శివుని రూపాలు
శివుడికి చేసే అభిషేకాల సందడి
ప్రజలందరు కోరే కోరికల అలజడి
ప్రజలను ఆదరించే అర్ధనారీశ్వరుడు
నాట్యమాడే భోలా శంకరుడు

# కుటుంబం

నవమాసాలు మోసి
జన్మనిచ్చింది అమ్మ
నవ్వుల వెలుగయ్యాడు నాన్న
చక్కనైన కథలు చెప్తుంది నాన్నమ్మ
ఆనందాన్ని ఆప్యాయతను పంచుతాడు తాతయ్య
చిలిపి పనులు ఆడుతుంది చెల్లి
చదువుకు సంధ్యారాగం అక్క
కోతి పనులను చేస్తాడు తమ్ముడు
ఇదే కుటుంబ నిలయం
ఇదే అందరికి దేవాలయం





# మహిళ

అమ్మగా ప్రేమిస్తుంది
భార్యగా తోడుంటుంది
చెల్లిగా ఆదరిస్తుంది
ఇంట్లో దాసిగా పనిచేస్తుంది
సర్వం త్యాగం చేస్తుంది
కన్నవారిని కంటికి రెప్పలా కాపాడుతుంది
అమ్మ లేకుంటే మనకు జన్మలేదు
ఆడది లేకుంటే ఇంటికి వెలుగు లేదు
ఆడపిల్లనమ్మా అని దిగులు చెందకు
ఆదిశక్తిగా ఈ లోకానికి నీవేంటో నిరూపించు.
ముద్దు ముద్దు మాటలు నేర్పేది
మనతో చిన్ని చిన్ని ఆటలు ఆడేది
అడుగడుగునా నీ సహకారం
నువు లేనిదే సాగునా ఈ జగం.
ఆడవారిని రక్షిద్దాం
ఆడవారి హక్కులను అణగతొక్కేవారిని శిక్షిద్దాం

# కళాశాల

పచ్చని చెట్ల నిలయం
మా పాలిట దేవాలయం
చదువుకు సంగీతం
విద్యార్థుల చక్కని జీవితం
స్నేహితులతో ఆటపాటలు
అదే అందరి ఆనందాల హరివిల్లు
అమ్మలా ఆదరిస్తారు గురువులు
విద్యార్థుల మనస్సు దక్కించుకునే అందాలు
ఉచితంగా ఇచ్చే చక్కని వస్తువులు
అదే విద్యార్థుల ఆనందానికి మొదటి మెట్టు
కొత్త విషయాలను అందించే పరిశోధనశాల
మా కళాశాల విజ్ఞానాన్ని పంచే జ్ఞానశాల



# వాస్తాపూర్

వాస్తాపూర్
ఓ మాధుర్య జ్ఞాపకాలు
నీటి ప్రవాహపులలో
కమ్మనైనా కిలకిల రాగాలతో
స్నేహితులతో కలిసి వెళ్ళినా మంచి ప్రయాణంలో
ఎన్నో విషయాలు తెలుసుకున్న మా జీవితంలో
పాడుబడ్డ గోడలపై పిల్లల దృశ్యాలు
చినిగిన దుస్తులు వేసుకొని నిమగ్నమైన ఆటలు
ముసలయ్య క్రిందపడ్డ తీరు
పల్లె ప్రజల పొలంలో కష్టాలకు మారుపేరు
చెక్కతో కూడి ఉన్న ఇల్లులు
సరైన వసతులు లేక కాలి నడకలు
వాస్తాపూర్ అందాలు
మరిచిపోలేని సంబరాలు



# చెరువు

ఓ చెరువు
నీవు ఉంటే పంటలు పండు
నీవు లేక మా కడుపులు ఎండు
చక్కనైన చెరువు సవ్వడి
అదే మా ఊరికి అలజడి
పంట పొలాలకు నీరుని అందిస్తావు
రైతన్న కడుపు నింపుతావు
కాలువల సప్పుడుతో
పల్లె ప్రజల ఆనందాలమయంతో
చక్కనైన తామరులు
మా బాటకు వెలుగును నింపే దీపాలు
చెరువు మా ఊరికి వెలుగు
అందులో దాగి ఉంది మా ఊరి పరువు




అ
ఆ
ఇ
ఈ
ఉ
ఊ
ఋ
మాతృభాష
అమ్మ
నాన్న

# మాతృభాష

కవుల మనసు మెచ్చే మన తెలుగు భాష
వెలుగు పలుకుల భాష మన తెలుగు భాష
అమ్మఒడి బడియై నేర్పు మాతృభాష
గోరుముద్దలలోని మాధుర్యం మాతృభాష
ప్రేమానురాగాలు పంచును
మదిలోని బాధలు తీర్చును
ఆనందాల హరివిల్లు మా భాష
రాష్ట్రంలో విరజిల్లే భాష
అద్భుతమైన భాష
ఆనందాన్ని పంచే భాష
మనసారా పలికేందుకు తడబడకు
ఊపిరి ఉన్నంత వరకు మరువబోకు
తెలుగు వారికి నిలయం
ప్రజలందరికి జ్ఞానోదయం

# బాలల దినోత్సవం

పసి మనసుల హృదయాలలో విరబూసిన గులాబీ
ప్రతీ పాపకు అతడేగా నచ్చిన చాచాజీ
దేశానికి ముద్దుబిడ్డలం
నెహ్రూ గారికి ఇష్టమైన పిల్లలం
కనబడతావు కంటికింపుగా
నువే దేశానికి అపురూపమైన యోధునిగా
ప్రేమకు ప్రతిరూపం మీరు
ఆప్యాయతకు అనురాగం మీరు
స్వచ్ఛమైన ప్రేమకు సాక్ష్యులం
చిరునవ్వుల ముఖములకు చిరునామాలు
అడుగు ముందుకేస్తూ
పసిపిల్లల హృదయాలలో నిలుస్తూ
భరత జాతి గర్వించే భారత జాతి పౌరులం
బంగారు భవితకు పునాదులం


బాలల దినోత్సవం



# నగరం

నగరంలో ఉండే అందాలు
వాటితో గడిపితే ఉంటాయి ఆనందాలు
నగరంలో ఉండే కాలుష్యం
ఇదే వారి బానిసత్వ జీవితం
నగరంలో కలిగే కష్టాలు
వారిలో కనిపించే ఇష్టాలు
తెగిపోయిన గాలిపటం లాగా
నగర ప్రజల హీనమైన బ్రతుకులలాగా
పల్లె వదిలి పట్టణానికి వచ్చిరి
పల్లె అందాలను మరిచిపోయిరి

# రక్షకభటుడు

మన దేశాన్ని రక్షించే ధీరులు
వారి పేర్లు చెబితే వస్తాయి చెమటలు
తప్పు చేసినవారి భరతం పడతారు
అందరికీ రక్షగా నిలుస్తారు
రక్షణకవచంలా దేశాన్ని రక్షిస్తారు
భటులుగా దేశానికి సేవలు చేస్తారు
ప్రజల కోసం కష్టిస్తారు
అందరి మనస్సులలో నిలుస్తారు.





# నవరాత్రులు

నవరాత్రి ఉత్సవాలు
దుర్గాదేవి ఆశీస్సులు
గుగ్గిలం మైసాక్షి ఘుమఘుమలు
రోజంతా దుర్గాదేవి పూజలు ఆనందోత్సవాలు
చిన్నపిల్లల ఆటలు
ఊరందరూ కోరే కోరికలు
దుర్గాదేవి పాటలు
అందరి ఇంట్లో సిరిసంపదలు
తొమ్మిది రోజుల పూజలు
ఊరి ప్రజల ఆరోగ్యాలు
రోజుకొక రూపం
ఊరంతటికీ దైవదీపం

# పల్లెటూరి అందాలు

పల్లెటూరి అందాలు
ఊరి ప్రజల ఆనందాలు
స్వచ్ఛమైన వనాలు
పల్లె రైతుల ధనాలు
పక్షుల రాగాలు
కాల్వల సవ్వడులు
పచ్చని పంటపొలాలు
ప్రజల పంచప్రాణాలు
పల్లె పండుగ సంబరాలు
పల్లె జీవనం అందరి ప్రాణాలు





# హరిత హారం

కమ్మని పిలుపు
చక్కని చురుకు
పచ్చనైన ధనం
స్వచ్ఛమైన వనం
తెలంగాణలో పచ్చదనం
ప్రజల ముఖాల్లో స్వచ్ఛదనం
తెలంగాణలో గొప్పవనం హరితహారం
ప్రజల కంటే మంచి ఆహారం
పచ్చని చెట్లు
ప్రగతికి మెట్లు
చెట్లను రక్షిద్దాం
చెట్లు నరికేవాడిని శిక్షిద్దాం

# దీపావళి

దీపావళి పండుగ
చూస్తేనే కనుల విందుగ
ధనలక్ష్మి వ్రతాలు
ఆడబిడ్డ పెట్టే ప్రసాదాలు
ఊరంతా వెలిగే దీపాలు
ఇంట్లోకి లక్ష్మిదేవి వస్తుందని ఊరందరి నమ్మకాలు
చిన్నపిల్లలు పేల్చే టపాకాయలు
వాటి ద్వారా పెరిగే కాలుష్య విధానాలు
ప్రజలు కోరే సిరి సంపదలు
పిల్లలు కోరే చదువు సంధ్యలు





# గల్ఫ్ దేశం

గల్ఫ్ దేశం పోయినారు
మీరు మీ ఇంటికి వెన్నెముక లాగా నిలిచారు
ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకునేవారు
ఎన్ని బాధలున్నా, రోగాలున్నా దాచుకునేవారు
నీవు వస్తావని ఎదురు చూసే నీ పిల్లలు
మిమ్మల్ని చూడగానే కలిగే ఆనంద భాష్పాలు
తినడానికి తిండి లేక
తాగడానికి నీరు లేక
కూలి పని కోసం
మమ్మల్ని వదిలి పోయినారు
పరాయి దేశపు కంపెనీలో
బానిస బ్రతుకు బ్రతుకుతున్నారు
సొంత ఊరికి దూరమయ్యారు
కొన్ని సంవత్సరాల ప్రేమానురాగాలు కోల్పోయారు

# ఆవు

ఆవు.. రోడ్లపైన తిరుగుతున్న తీరు
ఆకలితో
రోడ్లతో
నాలుగు కాళ్ళ అడుగులతో
బిడ్డ కోసం వెతికింపులతో
ప్లాస్టిక్ ఆహారం స్వీకరణ
మూగజీవాలకు బలి ఆవరణ
ముక్కోటి దేవుళ్ళ కొలువై
ప్రజలందరికి దర్శన భాగ్యమై
మూగజీవుల బంధం
ప్రజలందరికి మరో అనుబంధం





# చందమామ

అందమైన ఆకాశం
అందులో అందమైన మామ
కన్నెపిల్లల మనసు దోచుకుంటూ
అందరి మనసులు చూరగొంటూ
నువు కష్టాలను జయించుకుంటూ
వెన్నెల కాంతులను చిందిస్తూ
కలలన్నీ కథలై కనిపిస్తాయి
అనుబంధం లేకుండా మామ అని పిలుస్తాం
అతనే మన అందమైన చందమామ
నిను చూస్తే మాకు కనులవిందుగా
నువ్వే ఆకాశానికి అందానిగా

# స్నేహబంధం

ఎన్నటికీ వీడని బంధం
ఎప్పటికీ చెరగని దీపం
చిన్నప్పటి నుండి నేర్పే మంచి మాటలు
స్నేహితులతో ఆడే మంచి ఆటలు
స్నేహమే అందరి ప్రాణం
స్నేహితుడే అందరి పయణం
ఎప్పుడూ వీడిపోని బంధం
ఎప్పటికీ చెదరని రూపం
స్నేహంలో ఉన్న గొప్పతనం
బంధంలో ఉన్న మంచితనం
ఈ రెండూ కలిపితేనే స్నేహబంధం





# అమ్మ

నవమాసాలు మోసి
జన్మనిచ్చేది
గోరుముద్దలు పెడుతూ బుజ్జగించేది
పొత్తిళ్ళలో పసికందును చూసి ప్రసవ వేదన మరచిపోతుంది
మనకి జ్వరం వస్తే తల్లడిల్లి పోతుంది
జోల పాట పాడి నిద్దుర పుచ్చేది
మన కోసం ఎప్పుడూ ఓపికతో శ్రమిస్తుంది
నెత్తురు చుక్కల ప్రేమతో నాలో ప్రాణం పోసావు
నీ ఒడినే నాకు ఊయల చేసావు
నీ ప్రేమను నాకు కానుకగా ఇచ్చావు
బొమ్మలతో ఆడిస్తూ ఆనంద పరిచావు
సృష్టిలో ప్రతి ప్రాణికి మూల కారణం అమ్మ
మనకు జన్మనిచ్చిన ప్రేమ మూర్తి అమ్మ
ఎన్ని జన్మలెత్తిన తల్లి రుణం తీర్చుకోలేవు
మరచిపోనమ్మ నిన్ను మరుజన్మకైనా



# బాల కార్మికులు

చిన్నతనములో కార్మికులై
ఒకరి కింద బానిసలై
చిట్టి చేతులతో కష్టిస్తూ
ఎంత కష్టమైనా భరిస్తూ
చదువే లక్ష్యమని అంటుంటే
మా పని దారి  పట్టి నడుస్తుంటే
చిన్న వయస్సులో కుటుంబానికి తోడులో
బడి బాట పట్టే వయస్సులో
కార్మికుల బాట పట్టిన తీరులో
బాల కార్మికుల జీవితాలను మార్చినా మార్చుదాం
విద్యబాట పట్టేలా చేద్దాం.



## ఆడపిల్ల

సృష్టి సమీక్షంలో
ప్రాణం పోసుకున్న ఈ సమాజంలో
ఆకాశమంత ప్రేమతో
భూదేవంత సహనంతో
గాలి కూడా స్వేచ్ఛగా పీల్చలేని ఇరుకు ప్రపంచంలో
అగ్నిలా దహించి వేస్తున్న ఈ మృగాల మధ్యలో
వరదలై పారే కన్నీరులో
ఈ ప్రపంచంలో జీవిస్తూ
బ్రతుకు నీడ్చే ప్రతీ ఆడపిల్లకి మా జోహార్లు

# సముద్రం

సముద్రం అలల ప్రవాహం
నేటి సవ్వడిలో
కనిపించే దృశ్యాలను
చూడడానికి వస్తున్న జనాలు
ఫోటోలలో తేలుతున్న ప్రజలు
చేపలకు నిలయమై
జీవులకు ప్రాణమై
అలల మధ్య ఎన్నో కెరటాలు
సప్పుడు వింటుంటే మధుర జ్ఞాపకాలు





# గులాబీ

గులాబీ పూవు ఉంటుంది అందంగా
అది చెట్టుపై ఉంటుంది పరిమళంగా
దీని ముళ్ళు ఉంటుంది పదునుగా
తలలో ఉంటుంది కనువిందుగా
సువాసనలు వెదజల్లుతాయి రోజంతా
దాన్ని పట్టుకుంటే ఉంటుంది అద్భుతమైన
స్పర్శగా
ఆడపిల్ల అలంకరణకు అందమై
మహానీయుల నివాళులకి పుష్పగుచ్ఛమై

# దసరా పండుగ

దసరా పండుగ
చూస్తుంటే ఆనందాల వెలుగుగ
వాహనాల పూజలు
అమ్మవారి దర్శనాలు
ఇల్లంతా సువాసనలు నిండుగ
రెండు చక్రాల వాహనంతో పిల్లల ఆట పండగ
శమీ పూజలు
నిమగ్నమై ఉండే ప్రజలు









# మధ్యతరగతి

మధ్యతరగతి కుటుంబాలు
కష్టాలతో తేలే ప్రజల జీవితాలు
ఆకలి బాధతో కృంగుతూ
కష్టమే తన లక్ష్యమంటూ
పూట తిండి కరువై
జేబులో డబ్బులేక ఒకరికింద పనివాడై
ఇల్లు గడవడానికి కష్టమై
బాధతో ఉక్కిరిబిక్కిరై
బిడ్డ పెళ్ళి కోసం సతమతమై
పిల్లల చదువు కోసం ఆలోచన కర్తవై
ఇదే మధ్యతరగతి జీవితం
ఇది అంతులేని ప్రయాణం

# తరగతి గది

తరగతి గది
విద్యార్థుల జీవితాలను మార్చే వెలుగుల నిధి
ఉపాధ్యాయుల పాఠాలతో విద్యార్థుల అభిప్రాయాలు
స్నేహితులతో మంచి జ్ఞాపకాలు
పుస్తకం అక్షరాల నిండు ఆ వెలుగుల తరుణం
విద్యార్థుల లక్షణాలను పెంపొందించే వాహనం
తరగతి గది
ఆనందాల ధనం
పుస్తకంలో ఉండే మధుర గానం












# వృత్తులు

వృత్తులు
ఊరిలో వెలుగు నింపు కొవ్వొత్తులు
కుమ్మరి కుండలతో
వడ్రంగి నాగలితో
చాకలి తెల్లటి బట్టలతో
ఇనుప వస్తువుల మెరుపులతో
స్వర్ణకారుని బంగారు ఆభరణాలతో
మాదిగ వారి డప్పులతో
మత్స్యకారుల చేపల పట్టడాలతో
గొల్లవారి గొర్రెల సప్పుళ్ళతో
ఇలా ఎన్నో వృత్తుల కలయిక ఊరు
పనితనాకోరేకి ముందు నిలిచే తీరు

# లైంగిక దాడులు

ఆడపిల్ల పుడితే అంటారు అరిష్టం
తను ఒకరి జీవితంలో ఉండే అదృష్టం
ఆడపిల్ల అందానికి అపురూపం
ఇంటికి వెలుగుల దీపం
ప్రేమ అనే పేరుతో
ఆడపిల్లలను బలిస్తూ
కన్నవారి కడుపు తీపి కనుమరుగు చేస్తూ
పుట్టిన పసికందు నుండి
ముసలి వాళ్ల వరకు
బలి తీస్తున్నారు ఇలా
మృగాల మధ్యలో
బలి అవుతున్న ఈ సమాజంలో
ఆడపిల్ల జీవితం





# చెట్టు

చెట్టు అన్నీ తానైయె
అందరికీ తోడై
స్వచ్ఛమైన గాలినిస్తూ
మనిషికి నీడనిస్తూ
ఆకలి కడుపులను నింపుతూ
పండగలకు తోరణాలుగా వెలుగుతూ
ఆయుర్వేద మాత్రలతో
మనిషి జీవితాల మార్పులతో
పుట్టినప్పుడు ఉయ్యాలై జోకొట్టేది
చిన్న చిన్న అడుగులు వేస్తుంటే
వృద్ధాప్యం వయసులో చేతిలో కర్రై నడిపిస్తుంది
చివరి క్షణాలతో
చితిలా మనిషితో పాటు మరణిస్తుంది

# పాట

పాట
మాధుర్యపు బాట
అందరిలో కలిగించే నాట్య సందడి
రచయితల కలం నుండి వెలువడిన అమృత సవ్వడి
సామాన్య ప్రజల మాట
పాట రూపంలో మార్చే అందాల ఆట
విప్లవ పాటలో ఉన్న కమ్మదనం
దేవుని పాటలో కలిగిన భక్తిత్వం
సమాజంలోని మార్పులు
పాటలతో తెల్పును





# నవ్వు

నవ్వు
సంతోషాల పువ్వు
చిన్న చిన్న ముసి ముసి చిరునవ్వు
అందరి ముఖములో వెలిగే నవ్వు
సంబురంలో కనబడేది
ఆనందంలో బయటపడేది
ముఖంలో వెలుగేది
కుటుంబంలో ప్రవహించేది

# వ్యాపారి

వ్యాపారి
కష్టాలకు మొదటి మెట్టుగా నిలిచే సవారి
కుటుంబం నడపడానికి పడే కష్టం
తగిన ఫలితం వస్తే తనకు ఇష్టం
అందరికి సహాయపడుతూ సామాగ్రినందిస్తూ
నష్టలాభాలు భరిస్తూ
అనుక్షణం కష్టిస్తూ
గొప్ప వ్యాపారిగా పేరును సాధిస్తూ
అందరికి తోడుగా నిలుస్తూ
వ్యాపారి జీవితం
తన ఇంటిని మార్చే మంచితరం





# ఆకలి

ఆకలి బాధతో
మురికి కాలువల చెంత చేరి
ఎక్కెక్కి ఏడుస్తూ
నేటి ప్రవాహపు దారిలో నిందిస్తూ
తినడానికి తిండి లేక
ఆకలి బాధలో ఓపిక లేక
ఇంటింటికి తిరుగుతూ
బుక్కెడు బువ్వ అడుగుతూ
ఆకలి బాధ
మరచిపోలేని బాధ

# సంక్రాంతి

సంక్రాంతి సంబరాలు
ఊరి ప్రజల ఆనందాలు
మూడు రోజుల పండుగ
వాకిల్లంతా ముగ్గులతో నిండుగ
సంక్రాంతి పండుగ ప్రత్యేకత
ముందు రోజుల నుండి ఆతృత
హరిదాసుల పాటలు
ఊరి ప్రజల దానధర్మాలు
బుడు బుక్కల వేషాలు
గంగిరెద్దుల ఆటపాటలు
భోగి పండుగ
చూస్తేనే కన్నుల నిండుగ





# చరవాణి

చరవాణి
అందరికి సహాయపడే మహారాణి
అమ్మ గోరుముద్దలు పెడుతుంటే
చరవాణిలో వీడియోలు చూస్తుంటే
ఉద్యోగ వ్యక్తులకు కొత్త ఆలోచనలను ఇస్తుంది
విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని ఇస్తుంది
చరవాణిలో ఆటలతో
మధురమైన పాటలతో
ఆడవారి వంట నేర్పికలో
పని రాని వారికి పనితనంలో
బంధువుల పలకరింపులో
ప్రశాంతతకు మంచి రాగాలలో
అన్ని సమయాలలో
అన్నింటా వెలుగులలో
అందరి జీవితానికి కిరణమై
మంచి జీవిత లక్ష్యం సాధ్యమై
సాగెను ఈ వాణి
ఇదే చరవాణి.

# బిచ్చగాళ్ళు

కన్నవారు కాదని
ఎవరూ లేని ఒంటరి వాడని
రోజూ కడుపు తీపి కోసం
ఎప్పుడూ జీవించాలి నా కోసం
నా అనే వారు తోడు లేక
గుడి వద్దకు చెంత చేరి
చెయ్యి చాపి అడిగే భిక్షం
నా కడుపు నింపే మార్గపు రక్ష
కట్టుకోవడానికి బట్టలు లేక
కడుపు నింపుకోవడానికి తిండి లేక
ఇదే మా జీవితం
ఎవరిలో రాదు సహాయపు తనం





# ఇల్లు

ఇల్లు
ఆనందాల హరివిల్లు
ఇల్లే అందరి జీవనం
ఇల్లే అందరి పయనం
ఇల్లు అందించే నీడ
అదే ప్రజలందరు చేరే జాడ
ఇల్లే అందరి ప్రాణం
అదే అందరికి దైవరూపం
ఇల్లుతో ఉండే అనుబంధం
ఇల్లు అందరికి రక్త సంబంధం
అందరికి ఇష్టమైనది ఇల్లు
అదే అందరికి హరివిల్లు.

# అమ్మ ప్రేమ అమృతమయం

జోల పాట పాడి నిదురబుచ్చుతుంది
మన కోసం ఎప్పుడు చెమట చిందిస్తుంది
మా బాటకు వెలుగు నింపే దైవం
మా ఇంటిలో వెలిగే దీపం
మన కోసం తను గుమ్మంలో
ఎదురుచూస్తుంది
గుండెలపై ఎత్తుకొని ముద్దులు పెట్టేది
మన వెనక ఉండి ఆదిపరాశక్తిగా నిలిచేది
తన ప్రతిరూపాన్ని మొదటిసారిగా
చూసుకొని మురిసిపోయేది
దేనినైనా కొనగలం కాని అమ్మ ప్రేమను కొనలేము
మనం ఎదుగుతుంటే ఆనందమయంలో మునిగిపోతుంది





# స్వాతంత్ర్యఫలాలు

ఎందరో వీరుల త్యాగ ఫలం
స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు మూలం
తెల్ల దొరల గర్వాన్ని అణగతొక్కిన వీరులు
తుపాకి తూటాకు బలి అయిన పౌరులు
బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీర వనిత
కత్తి చేత పట్టి కదిలిన మహానుభవిత
భారతమాత ఒడిలో పెరిగినారు
తెల్లదొరలపై విజయం సాధించారు
బడుగు వర్గాల కోసం జీవితాంతం పోరాడిన వీరుడవు
అణగారిన వర్గాల్లో వెలుగు నింపిన మహానీయుడవు
స్వాతంత్ర్య సమరవీరుడవు
భారతమాత ముద్దు బిడ్డవు
అన్యాయాలను ఎదిరించిన అల్లూరి సీతారామరాజవు

# స్వాతంత్ర్యం

స్వాతంత్ర్య వేడుక
అదే అందరికి మంచి కానుక
భారత దేశ ముద్దు బిడ్డలు
స్వాతంత్ర్యం కొరకై పోరాడిన వీరులు
భారతమాత తల్లి ఒడిలో పెరిగినావు
మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించావు
ఎర్రకోటలో ఎగిరే జెండా
అదే మన మూడు రంగుల జెండా
అందరిని వదిలిపోయారు
భారత ప్రజల హృదయంలో నిలిచిపోయారు
మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు
బానిసత్వాన్ని తొలగించారు



## About the Author



Vadla Sreeja, hails from Mangalphad village, Yedapally mandal, Nizamabad district. Her parents are Vadla Gangaraju and Vadla Swapna. Her siblings are Shreya and Shiva. She finished her SSC from ZPHS, Yedapally, Intermediate from Ushodaya Mahila College and is currently pursuing MSCs III year at Telangana Social Welfare Degree College for Women, Armoor. Sreeja is a literary enthusiast and aspires to become a writer. Tholi Kiranaalu is her very first attempt and the young poet touched upon various contemporary aspects of human life. From beginning to end, Sreeja believes that we engage with nature very closely and it has a profound effect on humanity. Dr. N. Sujatha is her inspiration and the emerging poet wishes to publish more works that reflects the wonders of nature—of ecological and of human



SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com

